క్లుప్తంగా...

నేడు ఉప్పల్ ప్రెస్‌క్లబ్‌లో మట్టి గణపతుల పంపిణీ

ఉప్పల్: ఉప్పల్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమంలో ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని క్లబ్ సభ్యులు తెలిపారు. కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అవకాశాన్ని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

రామంతాపూర్: శ్రీనగర్‌కాలనీలోని ఎస్వీ గ్రామర్ స్కూల్‌లో ఆదివారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్స్, గైనకాలజీతో పాటు కళ్ల పరీక్షలు, కంటి ఆపరేషన్లు నిర్వహిస్తారు. వివరాలకు ఫోన్: 70132 04645.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి

హబ్సిగూడ: ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పలువురు సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు శనివారం హబ్సిగూడలోని క్యాంపు కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి చేతులమీదుగా చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గరిక సుధాకర్, మహేష్, కేవీఎల్ఎన్.రావు తదితరులు పాల్గొన్నారు.

సత్కారం



మల్లాపూర్: ఉప్పల్ నియోజకవర్గం పాస్టర్ ఫెలోషిప్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఎస్.తిమోతిని శనివారం మల్లాపూర్ ఈడెన్ ప్రేయర్ మినిస్ట్రీస్ యూత్ కమిటీ ప్రతినిధులు అభినందించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నరేష్, సురేష్, రవితేజ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పాలమూరుకు తరలిన బీఆర్ఎస్ నేతలు



పాలమూరుకు తరలివెళ్తున్న బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు

మల్లాపూర్: పాలమూరు ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి మల్లాపూర్, నాచారం డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నేత బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, నాచారం, మల్లాపూర్ డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న భరతనాట్యం



ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో శనివారం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కళాకారులు గజలక్ష్మీ, కృష్ణప్రియ, కార్తీక చాందిని, యామిని ప్రదర్శనలో పలు అంశాలను ప్రదర్శించి అలరించారు.

మట్టి వినాయకుడికి జై



గౌతంనగర్‌లో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్



బోడుప్పల్ బృందావన్ కాలనీలోని జేజీఆర్ ఉన్నత పాఠశాలలో..



గౌతంనగర్ డివిజన్ మధుసూదననగర్ వార్డు కార్యాలయంలో..

గౌతంనగర్: పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను పూజించాలని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం గౌతంనగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకులు పంపిణీ కార్యక్రమంలో నందికంటి శ్రీధర్ పాల్గొని మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్, వైనాల ప్రవీణ్, జీవన్‌రెడ్డి, నాగరాజు, యాదగిరి, సురేష్ సింగ్, వాసు, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

మధుసూదననగర్ కమ్యూనిటీ హాల్‌లో..

గౌతంనగర్ డివిజన్ పరిధిలోని మధుసూదననగర్ వార్డు కార్యాలయంలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. కార్పొరేటర్ మేకల సునీతయాదవ్ హాజరై విగ్రహాలను పంపిణీ చేశారు. అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సత్యనారాయణ, ఏఈ దివ్యజ్యోతి, నాయకులు మేకల రాముయాదవ్ ఉన్నారు.

బోడుప్పల్ జేజీఆర్ ఉన్నత పాఠశాలలో..

బోడుప్పల్: మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దామని జేజీఆర్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ జె.గంగరాజు అన్నారు. బోడుప్పల్ బృందావన్ కాలనీలోని జేజీఆర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే మట్టి, పిండి గణేషులను తయారు చేయించి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని కాపాడేందుకు మట్టి వినాయకులను మాత్రమే పూజించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడదాం..

హబ్సిగూడ: మట్టి గణనాథులను పూజించి పర్యావరణాన్ని కాపాడదామని కార్పొరేటర్ కక్కిరేని చేతనహరీష్ అన్నారు. శనివారం హబ్సిగూడ డివిజన్‌లోని వార్డు కార్యాలయం వద్ద కార్పొరేటర్ కక్కిరేని చేతనహరీష్ మట్టి వినాయకులను పంపిణీ చేశారు. అధికారులు డీఈ చందన, రజనీకాంత్‌రెడ్డి, సుదర్శన్, నాయకులు చెల్లోజు ఎల్లాచారి, రవి, భరత్‌జీ, వేణుగోపాల్ పాల్గొన్నారు.

మట్టి విగ్రహాల పంపిణీ

మల్కాజిగిరి: వినాయక చవితి సందర్భంగా మల్కాజిగిరి, ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ల కార్పొరేటర్లు శ్రవణ్, ప్రేమ్‌కుమార్‌లు జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు అజయ్, వేణుగోపాల్, దయానంద్ నాయకుల సత్యమూర్తి, బాబు, కిషోర్, దామోదర్, మల్లేష్ పాల్గొన్నారు.

మట్టి గణపతిని పూజిద్దాం

రామంతాపూర్: వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. డీఈ చందన, ఏఈ శ్వేత, వార్డు ఆఫీస్ మేనేజర్ పోచయ్య, మహేందర్, డాక్టర్ పీఎల్ అశోక్, శ్యామ్‌రావు పాల్గొన్నారు.



హబ్సిగూడలో పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ చేతన



విగ్రహాలను పంపిణీ చేస్తున్న మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్



ఈస్ట్ ఆనంద్‌బాగ్ పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్



రామంతాపూర్‌లో పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

అమెరికాతో ఒప్పందాన్ని విరమించుకోవాలి

రామంతాపూర్: జీ20 సమావేశంలో అమెరికాతో చేసుకున్న పౌల్ట్రీ ఒప్పందాన్ని నిరసిస్తూ శనివారం రామంతాపూర్ చికెన్ షాప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రధాన రహదారిలో ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు వరుణ్ యాదవ్, సీపీఎం కార్యదర్శి ఎర్రం శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో ప్రస్తుతం పౌల్ట్రీ పరిశ్రమ అనేక సమస్యలతో సతమతమవుతోందని, ఆ పరిశ్రమను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన జీ20 సమావేశంలో పౌల్ట్రీ రైతులు నడ్డి విరిచేలా అమెరికా ప్రజలు వాడని చికెన్ (లెగ్‌పీస్, లివర్) వ్యర్థాలను దిగుమతి చేసుకోవాలని, దానికి సంబంధించిన సుంకాలను తగ్గించి భారత ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడం దారుణమన్నారు. చికెన్ వ్యాపారస్తులు అనంతరెడ్డి, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె ఉధృతం చేస్తాం

సాక్షి, మేడ్చల్ జిల్లా: సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు నిరవధిక సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోందని ఏఐటీయూసీ, సీఐటీయూ జిల్లా నాయకులు నరసింహ, చంద్రశేఖర్, అశోక్ విమర్శించారు. ఆరో రోజు సమ్మెలో భాగంగా శనివారం మేడ్చల్–మల్కాజిగిరి కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు ధర్నా, మానవహారం నిర్వహించారు. అంగన్‌వాడీ జాయింట్ యాక్షన్ కమిటీ (సీఐటీయూ, ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. రాష్ట్రంలో 70 వేల మంది అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు సమ్మె నిర్వహిస్తుంటే ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. కార్యక్రమంలో వామపక్ష ట్రేడ్ యూనియన్ల జిల్లా నాయకులు శివరాణి, అంజమ్మ, సువర్ణ, బాలమణి, శుక్ల, నాగమణి, అరుణ, రేణుక, మీనాక్షి, కిషోర్, జాన్, శ్రీనివాస్, హరినాథ్‌రావు, శోభారాణి, సునీత, పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌రహిత పీర్జాదిగూడ లక్ష్యం



శాంతివనం పార్కులో వ్యర్థాలను సేకరిస్తున్న మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి తదితరులు

మేడిపల్లి: స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో భాగంగా నగరాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చడానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ శ్రీకారం చుట్టింది. మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, కమిషనర్ ఇస్లావత్ నమ్య ఆధ్వర్యంలో శనివారం శాంతివనం పార్కులో ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ బాటిళ్లు మొదలైన పర్యావరణానికి హానిచేసే వ్యర్థాలను వేరుచేసే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా పేపర్ బ్యాగ్స్, జ్యూట్ బ్యాగ్స్, రీసైక్లింగ్ చేసేందుకు అనువైన కంపోస్టబుల్ ప్లాస్టిక్ వస్తువులు ఉపయోగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు తూంకుట్ల ప్రసన్నలక్ష్మి శ్రీధర్‌రెడ్డి, భీంరెడ్డి నవీన్‌రెడ్డి, కొడె పోచయ్య, ఏంపల్లి అనంతరెడ్డి, మద్ది యుగేందర్‌రెడ్డి, నాయకులు రఘువర్ధన్‌రెడ్డి, ప్రభు, శంకర్, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం



మాట్లాడుతున్న మేడ్చల్ జోన్ డీసీపీ శబరిష్

అల్వాల్: నేరాలను నియంత్రించేందుకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని మేడ్చల్ జోన్ డీసీపీ శబరిష్ అన్నారు. శనివారం అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంఈఎస్ కాలనీలో రూ.6 లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో ఎలాంటి నేరాలు జరిగినా సీసీ కెమెరాలు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో అల్వాల్ సీఐ ఉపేందర్, డీఐ ప్రమోద్‌కుమార్, కాలనీ అధ్యక్షులు మధుకర్‌మానే, ఉపాధ్యక్షులు కొండల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అరవింద్‌రావు, కాలనీవాసులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో పర్యటించిన కమిషనర్

ఘట్‌కేసర్: మున్సిపాలిటీలోని రెండో వార్డులో కమిషనర్ సాబేర్ అలీ, వైస్ చైర్మన్ మాధవరెడ్డి, స్థానిక కౌన్సిలర్ రమాదేవితో కలిసి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా సీ–2 పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్థానికులు వాకింగ్, వ్యాయామం చేసుకోవడానికి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు యాదగిరిరావు, విమల, శశికళ, ఆంజనేయులు, శివ, యదయ్య, రాజు, హనుమంతరావు, సత్యంరావు, సంజీవముదిరాజ్ పాల్గొన్నారు.



పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

అల్వాల్: ఈ నెల 18 నుంచి 22 వరకు జరిగే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని కోరుతూ శనివారం అల్వాల్ చౌరస్తాలో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి ప్రతినిధులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షురాలు మంగమ్మ, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు వినయ్ మాట్లాడుతూ దివ్యాంగుల పెన్షన్ రూ.200 నుంచి రూ.4 వేల వరకు పెంపుకు ఘనత మందకృష్ణ మాదిగదే అన్నారు. 29 సంవత్సరాల నుంచి ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నా ప్రభుత్వాలు బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశ పెట్టడం లేదన్నారు. కార్యక్రమంలో ఆర్.మల్లేష్, బి.లక్ష్మీ, జి.నాగయ్య, లక్ష్మీకుమారి, రమాదేవి, ఆర్.క్రిష్ణనాయక్, ఎస్‌కే రహీం, హజ్రాబేగం తదితరులు ఉన్నారు.



విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలి



లయోల అకాడమి ప్రతినిధులు

అల్వాల్: విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించే లక్ష్యంతో అల్వాల్ లయోలా అకాడమీలో రెండు రోజుల పాటు సదస్సు నిర్వహించారు. ప్రధానంగా విభిన్న అంశాలపై నాయకత్వ లక్షణాల పెంపుదలకు సంబంధించి విద్యార్థులకు జ్ఞానోదయ కల్పించే ఉద్దేశ్యంతో కార్యక్రమాన్ని రూపొందించినట్లు అకాడమీ నిర్వాహకులు వెల్లడించారు. శనివారం సదస్సు ముగింపులో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖులు, 12 కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్.జోజిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మేడిపల్లి: ఇంటర్‌నెట్ వాడకం పెరిగాక సైబర్ నేరాలు కొత్తపుంతలు తొక్కుతున్నాయని, సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మేడిపల్లి సీఐ సైదులు తెలిపారు. బోడుప్పల్‌లోని ఒమేగా మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం మేడిపల్లి పోలీసులు, సైబర్ క్రైమ్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలతో మోసపోకుండా ఉండేందుకు అవగాహన కల్పించారు. రాచకొండ సైబర్ క్రైం పోలీస్ అధికారులు సబ్‌ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



చర్లపల్లి చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీదేవి

కుషాయిగూడ: వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ చర్లపల్లి చెరువులో నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు నమోదుపై అవగాహన

మేడ్చల్‌రూరల్: మండలంలోని గౌడవెల్లి గ్రామ పరిధిలోని యశోద నర్సింగ్ కళాశాలలో శనివారం పంచాయతీ అధికారులు, పాలకవర్గం ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శి శాంతి, ఉపసర్పంచ్ పెంటమ్మ, బీఎల్ఓలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

మేడ్చల్‌రూరల్: మండలంలోని రాజబొల్లారం గ్రామంలో మల్లారెడ్డి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించి శిబిరంలో గ్రామస్తులు పాల్గొనగా వారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్, నాయకులు మోహన్‌బాబు, రవినాయక్, మహేశ్, వెంకట్, భిక్షపతి, లక్ష్మీనారాయణ, నర్సింహ గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీవారికి విశేష అలంకారం



మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్ శ్రీలక్ష్మీ వేంకటేశ్వర దేవస్థానంలో శనివారం ప్రత్యేక పూజలను అర్చకులు ముడుంబై వేంకటరమణాచార్యులు, తులసి రమణాచార్యులు నిర్వహించారు. స్వామివారిని వివిధ రకాల పూలతో సుందరంగా అలంకరించారు.

మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

మల్కాజిగిరి: ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం ప్రవేశపెట్టడంపై మల్కాజిగిరి బీజేపీ ధన్యవాదాలు తెలిపింది. శనివారం ఆనంద్‌బాగ్‌లో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్పొరేటర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ చేతి కులవృత్తుల వారు అవసరమైన పరికరాలు, యంత్రాలు కొనుగోలు చేయడానికి ఈ పథకం ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు సదానంద్‌గౌడ్, వి.కె.మహేష్, రవియాదవ్, మంగేష్, లక్ష్మణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణ స్కూల్‌లో వినాయక చవితి వేడుకలు

కుషాయిగూడ: కుషాయిగూడ బ్రాంచీ నారాయణ ఈ టెక్నో స్కూల్‌లో శనివారం వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్కూల్ ఏజీఎం పురుషోత్తమ్‌రెడ్డి వినాయక చవితి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపల్ అపరంజిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థుల చేతుల్లో మట్టి వినాయకులు



మేడిపల్లి: పీర్జాదిగూడ భాష్యం బ్లూమ్స్ పాఠశాలలో వినాయక చవితి పండగను పురస్కరించుకొని శనివారం పాఠశాల యాజమాన్యం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మట్టితో తయారైన విగ్రహాలతో పర్యావరణానికి ఎటువంటి హానికలగదని విద్యార్థులకు వివరించడంతో పాటు వారితో మట్టి విగ్రహాలను తయారు చేయించారు. పిల్లల చేతుల్లో రూపుదిద్దుకున్న అందమైన మట్టి గణపతులను విక్రయించగా వచ్చిన మొత్తాన్ని అనాథ శరణాలయానికి అందజేశారు. భాష్యం బ్లూమ్స్ సీఈఓ చైతన్య పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి స్పందన లభించింది. కార్యక్రమంలో జోన్–2 డీన్ అర్చన, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సలోమి, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

ఘట్‌కేసర్: కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ యోజన పథకంలో 18 కులాలకు చేయూత కల్పించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ అవుషాపూర్‌లో ఓబీసీ మోర్చా గ్రామశాఖ అధ్యక్షుడు సత్యనారాయణ ఆధర్యంలో భారత ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి శనివారం పాలాభిషేకం చేశారు. ముఖ్యఅతిథిగా ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి హాజరై పాలాభిషేకం చేశారు. శ్రీను, సందీప్, వెంకటరెడ్డి, భానుయాదవ్, మశ్చేందర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, బస్వరాజ్, ప్రవీణ్, కృష్ణయాదవ్, సాయికిరణ్ పాల్గొన్నారు.